
జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం



## ఖమ్మం

గురువారం | 6 | మార్చి | 2025 | పేజీలు : 4

## విద్యుత్ అధికారుల పొలం బాట



# వైద్యంలో మేటి

## సాయంలో సాటి లేని డాక్టర్ కూరపాటి

-సామాజిక సేవకు ఆద్యుడు.. పేద పిల్లలకు ఉత్తమ వైద్య దేవుడు

-ఖమ్మం సేవా రత్న 'అభయ' కు మార్గదర్శి






ఖమ్మం ప్రతినిధి
ప్రజా జ్యోతి

ఖమ్మం గుమ్మంలో వైద్యరంగంలో ఉత్తమ సేవలను అందిస్తూ అనేక రోగుల జీవితాన్ని ఆనం దమయం చేయడంలో అవధులు లేని సేవలు అందించుటకు అనుక్షణం పరితపిస్తున్న పరిచయం అక్కర్లేని ఈతరం పిల్లల ప్రముఖ వైద్యులు సామా జిక సేవకు నిలువెత్తు నిదర్శనం డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్. డాక్టర్ కూరపాటి


మిగతా 2 లో..

## పడకేసిన పారిశుధ్యం



తిరుమలాయపాలెం, మార్చి 4, ప్రజా జ్యోతి :
తిరుమలాయపాలెం మండలంలోని పలు గ్రామాలలో పారిశుధ్య లోపిం చి సైడ్ డ్రైనేజీలు, వీధులు దుర్వా సనతో కంపరం పుట్టిస్తున్నాయి తిరుమలాయపాలెం మండలంలోని ఇస్లావత్ తండాలో పారిశుధ్య లోపం కొట్టొచ్చినట్టుగా కనబడుతుంది ఒక పక్కన గవర్నమెంట్ పాఠశాల ఇరువైపులా మురుగు కాలువలు దుర్వాసనతో బడి పిల్లల చదువులు కొనసాగుతున్నాయి వీధుల వెంట చెత్తాచెదారం చేరి

మిగతా 2 లో..



# స్త్రీనిధి రుణాలు గోల్‌మాల్..

2 లో

-నిజాయితీకి నిందలా..?
-మండలంలో కోట్ల రూపాయల కుంభకోణం
-పనితీరు మార్చుకోవాలన్నందుకు పరోక్షదాడి
-వారు చేస్తున్న ఆరోపణ అవాస్తవం
-అవినీతి చిట్టా.. అధికారుల దృష్టికి సొమ్ము రికవరీ చేసే వరకు ఉపేక్షించేది లేదు
-మీడియా సమావేశంలో ఏపియం బీరవల్లి రాంబాబు

# వైద్యంలో మేటి.. సాయంలో సాటిలేని డాక్టర్ కూరపాటి

(మొదటిపేజీ తరువాయి)

ఉమ్మడి ఖమ్మం జిల్లా నలుమూలలే కాకుండా సరిహద్దు జిల్లాలు నల్గొండ, వరంగల్ తో పాటు రాష్ట్రంలో పలు జిల్లాలలో చిన్న పిల్లలకు వైద్య పరంగా ఏదైనా సమస్య వస్తే మొదట వినిపించే పేరు కూరపాటి పిల్లల వైద్యశాల, 2011వ సంవత్సరం నుండి వైరా రోడ్డు బాబురావు పెట్రోల్ బంకు పక్కన నెలకొల్పి అత్యాధునిక వైద్య సదుపాయాలతో ఎందరో చిన్నారులకు అందరికీ అందుబాటు వైద్యాన్ని చేస్తూ వారి జీవితాలను సంపూర్ణ ఆరోగ్యస్తులుగా కేరింతలు కొట్టేలా తీర్చిదిద్దటంలో తనకు తానే సాటి అని నిరూపించుకుంటున్నారు.

ప్రముఖ రాజకీయ నాయకులు కూరపాటి వెంకటేశ్వర్లు, హైమావతి దంపతులకు రెండో సంతానంగా జన్మించిన కూరపాటి ప్రదీప్ కుమార్ వైద్యవృత్తిలో అగ్రగామిగా ఉంటూ , అతి తక్కువ ఖర్చుతోనే సేవలందిస్తూ మరోవైపు తండ్రి నుండి పొందిన సామాజిక సేవా దృక్పథంతో యువం ఫౌండేషన్ 2019లో నెలకొల్పి యువతలో దాగి ఉన్న సృజనాత్మకతకు అద్దం పట్టేలా కెరీర్ గైడెన్స్ అందిస్తూ ఆపద సమయంలో అన్నివేళలా సహాయ సహకారాలు ఈ ఫౌండేషన్ ద్వారానే అందిస్తున్నారు. దీనిలో భాగంగానే ప్రతి నెల తలసీమియా బాధితులకు రక్తాన్ని సేకరించి అందించుటలో యువం ఫౌండేషన్ సభ్యులు ముందున్నారు. సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా అన్ని మతాల సాంప్రదాయాలను గౌరవిస్తూ సంక్రాంతి, క్రిస్మస్ రంజాన్ వంటి పండుగలకు తన వంతు సహాయంగా సేవా కార్యక్రమాల్లో ముందుంటూ వారికి ప్రోత్సాహంగా ఉంటున్నారు అలాగే చదువులో రాణిస్తూ వివిధ రంగాల్లో స్థిరపడాలనే పేదింటి విద్యార్థులకు ఎందరికో ప్రోత్సాకంగా వారి అభిరుచికి తగ్గట్లుగా జీవితంలో స్థిరపడేలా వెన్నుదన్నుగా నిలవడంలో ముందున్న వైద్యులు డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్ కావడం మరో విశేషం. సామాన్యుడిగా ప్రస్థానం ప్రారంభించి అనన్య సామాన్యుడిగా అంచలంచెలుగా తన పరిధిని విస్తరించుకొని అటువైద్యం ఇటు సామాజిక సేవా కార్యక్రమాల్లో లాభాపేక్ష లేకుండా నిష్పక్షపాతంగా సేవలందిస్తున్న డాక్టర్ కూరపాటికి ఎన్నో అవార్డులు రివార్డు వరించాయి దానిలో జాతీయ స్థాయిలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఉత్తమ డాక్టర్ గా గుర్తించడమే కాకుండా సేవారత్నగా విద్యారత్న వంటి ప్రఖ్యాత పురస్కారాలను కూడా పొందారు . ఖమ్మం మరియు పరిసర ప్రాంత జిల్లాలలో ప్రజలకు, పిల్లలకు




వైద్యమే కాకుండా ఎందరో పేదలకు మల్టీ స్పెషాలిటీ విభాగంలో కూడా తన వంతు సేవలందించాలని దృఢ సంకల్పంతో ప్రముఖ వైద్యుల సేవలను ఒక దగ్గరకు చేర్చి ఆధునిక వైద్య సదుపాయాలతో శ్రీ అభయ హాస్పిటల్ చైర్మన్ గా మేనేజింగ్ డైరెక్టర్ గా కూడా తన ప్రస్థానం ప్రారంభించారు

ఇలా పేద ప్రజల పక్షాన చిన్నారులు పక్షాన వైద్యదేవుడిగా ఉంటూనే సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందున్న డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్ ఖమ్మం గుమ్మానికి ఒక ఆణిముత్యంగా ఇలానే సేవలందించాలని నిరుపేద ప్రజలు అన్ని వర్గాల వారు కోరుకుంటున్నారు.

# పడకేసిన పారిశుధ్యం

(మొదటిపేజీ తరువాయి)



ఆ చెత్తలో దోమలు చేరి ప్రజలను రోగాల బారిన పడవేస్తున్నాయి మురుగు కాలువలు మొత్తం కూడా వీధుల వెంబటి నిండిపోయి వీధుల పైకి మురుగునీరు వస్తున్న దృశ్యాలు దర్శనమిస్తున్నాయి స్కూలు పరిసర ప్రాంతాల మొత్తం దోమలమయంగా తయారైంది కనీసం నెలకు ఒకసారి కూడా బ్లీచింగ్ చేసే పరిస్థితి లేదు అసలు అధికారులు ఆ గ్రామపంచాయతీకి వస్తున్నారో రావట్లేదు కూడా తెలవటం లేదు గ్రామపంచాయతీ సిబ్బంది కూడా వీధులలో లేనట్టుగానే తెలియ వస్తుంది. ఏది ఏమైనా గానీ స్పెషల్ ఆఫీసర్ల ఆధీనంలో ఉన్న గ్రామపంచాయతీలు మండలంలో అన్నిటి పరిస్థితి ఈ విధంగానే తయారయింది ఏ గ్రామానికి వెల్లిన గాని అపరిశుభ్రత లోపం కళ్ళకు కట్టొచ్చినట్టుగా కనిపిస్తుంది గ్రామపంచాయతీ అధికారులు సరిగ్గా విధులకు హాజరు అవడం లేదు అనే వాదన కూడా వినిపిస్తేనే ఉంది 11:00 అయినా గాని గ్రామపంచాయతీలు తాళాలు వేసి ఉంటూనే ఉన్నాయి. ఎక్కడ వేసిన గొంగళి అక్కడనే ఆన్నట్టుగా పరిశుద్ధ లోపంతో గ్రామపంచాయతీలు కొట్టుమిట్టాడుతున్నాయి ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామపంచాయతీలను అభివృద్ధి పథంలో నడిపించాలని ప్రజలు కోరుతున్నారు.

## ఘనంగా విద్యుత్ లైన్ మెన్ దివాస్ దినోత్సవం

**తిరుమలయపాలెం, మార్చి 5, ప్రజా జ్యోతి :**
తిరుమలాయపాలెం మండల కేంద్రంలో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో లైన్మెన్ దివాస్ దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు విద్యుత్ శాఖ ఏఈ రామాల భాస్కర్ రావు అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది భాస్కర్ రావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్లో సమయపాలన పాటించాలని, మీరు చేసే పనిలో తగు జాగ్రత్తలు పాటించాలి, ప్రమాదాలను అరికట్టండి ప్రజలకు ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ నుంచి మెరుగైన సేవలు అందించాలి కర్నాటి వరుణ్ రెడ్డి ఆదేశాల మేరకు జూనియర్ లైన్మెన్ నుండి గ్రేడ్ వన్ ఫోర్ మెన్ వరకు అందరూ సక్రమంగా ఎవరికి ఎవరు పోటీలు పడకుండా ఒకరినొకరు అర్థం చేసుకొని సమయభావంతో పనిచేసుకుంటూ విద్యుత్ శాఖకు ఎలాంటి మచ్చ రాకుండా ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ప్రజలతో మమేకమై పని చేయాలని ఏ ఒక్క గ్రామాలలో కూడా విద్యుత్ శాఖ పై అపవాదు రాకూడదని ప్రజలకు మన వంతుగా మనం సేవ చేయాలని ఈ సందర్భంగా తెలియజేసినారు ఈ కార్యక్రమంలో ఎస్ ఎల్ ఐ కిలార్ నాగేశ్వరరావు, సబ్ ఇంజనీర్ ఆదినారాయణ, గడ్డి కొప్పుల రాములు, లైన్ ఇన్స్పెక్టర్ ఎడ్ల ప్రభాకర్, అసిస్టెంట్ లైన్మెన్లు, లైన్మెన్లు ఏ ఎల్ ఎం లు కార్మికులు పాల్గొన్నారు.



# స్త్రీనిధి రుణాలు గోల్‌మాల్

కల్లూరు మార్చి 05(ప్రజా జ్యోతి):
మండలంలో స్త్రీనిధి రుణాలు గోల్ మాల్ అయ్యాయని,సెర్ప్ లో పనిచేస్తున్న కొంతమంది అధికారులు డ్వాక్రా సభ్యుల నుంచి స్త్రీనిధి రుణాలు రికవరీ చేసినప్పటికీ జమ చేయకపోవడంతో ప్రశ్నించినందుకు కావాలనే నిందారోపణ చేస్తున్నారని బుధవారం స్త్రీ శక్తి భవనంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఏపిఎం బీరవల్లి రాంబాబు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 31 గ్రామపంచాయతీలకు 7 క్లస్టర్లు ఉన్నాయని 46 మంది గ్రామ దీపికలు పనిచేస్తున్నారని తెలిపారు.1693 డ్వాక్రా గ్రూపులు ఉండగా అధికారుల నిర్లక్ష్యం వల్ల 900 గ్రూపులు మాత్రమే కొనసాగుతున్నాయని తెలిపారు. ఉన్న గ్రూపులలో స్త్రీ నిధి రుణాలు రికవరీ సక్రమంగా కాకపోవడంతో అనుమానం వచ్చి ఒక కస్టర్ ని ఆడిట్ చేయించడం జరిగిందని తెలిపారు.ఆడిట్ లో సుమారు 54 లక్షల రూపాయలు గోల్ మాల్ జరిగినట్లు నిర్ధారించడం జరిగిందని అన్నారు.అందులో కొంతమంది ఉద్యోగులు తప్పు చేసినట్లు ఒప్పుకొని రికవరీ చేస్తామని లిఖితపూర్వకంగా రాసి ఇచ్చినట్లు తెలిపారు.ఈ క్రమంలో శ్రీనిధి రుణాలు రికవరీ చేయడం కోసం అత్యవసర సమావేశం ఏర్పాటు చేసి నిధులు రికవరీ చేయాలని ఆదేశించడంతో సొమ్ము రికవరీ చేయాల్సి వస్తుందని అవినీతికి పాల్పడిన కొంతమంది ఉద్యోగులు కావాలనే దురుద్దేశంతో వారితో అసభ్యంగా మాట్లాడానని నిందలు వేస్తున్నారని అన్నారు.కానీ వారు ఆరోపిస్తున్న ఆరోపణలో ఎటువంటి వాస్తవం లేదని కేవలం విధి నిర్వహణ గురించి మాత్రమే మాట్లాడటం జరిగిందని తెలిపారు. పనితీరు సక్రమంగా లేని 15 మందికి మెమో జారీ చేయడంతో సమస్యని మరింత ఉధృతం చేస్తూ అస్సలు విషయాన్ని పక్కత్రోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని ఆవేదన వెల్లబుచ్చారు.మండలంలో స్త్రీనిధి రుణాలు అవకతకలు జరిగినట్లు రికార్డు పరమైన ఆధారాలు ఉన్నట్టు తెలిపారు.ముందస్తుగానే మండలంలో జరుగుతున్న ప్రతి విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లానని తెలిపారు.ఏ పంచాయతీలో ఎంత అవినీతి జరిగిందో లెక్కలతో సహా జిల్లా కలెక్టర్,ప్రాజెక్టు డైరెక్టర్ కి అందజేయనున్నట్టు తెలిపారు. ఎవరు ఎన్ని నిందలు వేసిన ఉన్నత అధికారుల సహకారంతో నిధులు రికవరీ చేపిస్తామని అన్నారు. అయితే ఇంత అవినీతి జరుగుతుంటే గత పది సంవత్సరాల నుండి సెర్ప్ అధికారులు ఎందుకు స్పందించలేదని మండలంలో చర్చినీయంగా మారింది.అవినీతికి పాల్పడిన వారికి కొమ్ముకాశారా..? అనే అనుమానాలు రేకెత్తిస్తున్నాయి.స్త్రీనిధి రుణాల అవకతవకల్లో ఎవరి ప్రమేయం ఎంతుందనేది తెలియాలంటే మండలంలో అన్ని క్లస్టర్లను నిష్పక్షపాతంగా ఆడిట్ జరిపించాలని మండల ప్రజలు కోరుతున్నారు.పూర్తిస్థాయిలో నిష్పక్షపాతంగా ఆడిట్ జరిగితే కోట్ల రూపాయలు స్త్రీనిధిలో జమ అవుతాయని అంటున్నారు.ఈ విషయంపై జిల్లా కలెక్టర్ సంబంధిత శాఖ పిడి దృష్టి సారించి స్త్రీనిధి రుణాలు రికవరీ చేయించి అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.వాస్తవాలను వెలికి తీసే క్రమంలో ఏం జరుగుతుందో వేచి చూడాల్సిందే..

## విద్యుత్ అధికారుల పొలం బాట

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
రైతులకు మెరుగైన , ఉత్తమమైన సేవలు అందించడంలో భాగంగా విద్యుత్ అధికారులు నేరుగా వ్యవసాయ క్షేత్రాలను సందర్శించి అక్కడ ఉన్న విద్యుత్ సమస్యలను పరిష్కారించే కార్యక్రమం “ విద్యుత్ అధికారుల పొలం బాట” అని శ్రీ ఇనుగుర్తి శ్రీనివాసా చారి, ఖమ్మం సర్కిల్ , సూపెరింటెండింగ్ ఇంజనీర్ పేర్కొన్నారు . రాములు తండా, మంచుకొండ లో పొలం బాట కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

సర్కిల్ పరిధిలో ఇప్పటి వరకు 309 పొలంబాట కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని ఇందులో 476 వంగిన స్థంబాలు, 590 లూజ్ లైన్లు , 747 మధ్య స్థంబాలు ఏర్పాటు చేశామని చెప్పారు. ట్రాన్స్ఫార్మర్ల ఫేల్యూర్లు కాకుండా సరిగ్గా ఎర్తింగ్ ఉండేటట్లు ఏర్పాట్లు చేస్తున్నామని వివరించారు. మోటార్లకు కెపాసిటర్లు పెట్టుకోవాలని రైతులకు అవగాహనా కల్పిస్తున్నామని, కెపాసిటర్లు అమర్చడం ద్వారా మోటార్లు మరింత కాలం మన్నిక గా ఉండేందుకు దోహద పడుతాయన్నారు. లో వోల్టేజ్ సమస్య ఉండదన్నారు. ఆటో స్టార్టర్లు కూడా తొలగించాలని విజ్ఞప్తి చేస్తున్నామని తెలిపారు .

అలాగే జీరో విద్యుత్ ప్రమాదాల లక్షంగా సర్కిల్ లోని డి.ఈ టెక్నికల్ ఆధికారులను సేఫ్టీ అధికారులుగా నియమించామని , రైతులకు విద్యుత్ ప్రమాదాల నివారణకు విస్తృత ప్రచారం కలిపించి చైతన్యం కలిపిస్తున్నారని వివరించారు . రైతులు , వినియోగదారులు ఎట్టి పరిస్థితిల్లో స్వంతంగా విద్యుత్ పనులు చేయకూడదని కోరుతున్నామన్నారు . ఇందులో తక్కువ ఎత్తులో ఉన్న 115 ట్రాన్స్ఫార్మర్ల గద్దెల ఎత్తు పెంచామన్నారు . ప్రమాద భరితంగా ఉన్న డబల్ ఫీడింగ్ , లో లెవెల్ లైన్ క్రాస్సింగ్స్ లను తనిఖీలు చేపట్టి వాటిని సరిచేస్తున్నామని, ఇందులో భాగంగా ఇప్పటి వరకు 808 డబల్ ఫీడింగ్ , 213 లో లెవెల్ లైన్ క్రాస్సింగ్స్ లను మార్చామని తెలిపారు . హార్వెస్టర్ల వలన ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్న ప్రదేశాలతో పాటు ఎక్కడైతే లైన్లు తక్కువ ఎత్తులో ఉన్న వాటి స్థానాలలో 9.1 మీటర్ స్తంభాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు . తద్వారా ఎత్తు పెరిగి ప్రమాదాలను నివారించగలుతామని చెప్పారు.

రైతులకు మరింత మెరుగైన నాణ్యమైన సేవలు అందించడానికి సంస్థ కట్టుబడి ఉన్నదని, రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తిన 1912 టోల్ ఫ్రీ నంబర్ కు ఫోన్ చేయాలని కోరుతున్నామన్నారు.

ఎల్లప్పుడూ రైతులకు అత్యుత్తమ సేవలు అందించడానికి కంకణ బద్ధులై పనిచేస్తున్నామని తెలిపారు.

# పామాయిల్ పంట సాగు రైతులకు లాభదాయకం

### మండల వ్యవసాయ శాఖ అధికారి రామడుగు. వాణి





**కూసుమంచి మార్చి 05 ప్రజా జ్యోతి**

కూసుమంచి మండలంలోని గురువాయిగూడెం గ్రామంలో రైతులకు పామాయిల్ సాగు పై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి మాట్లాడుతూ పామాయిల్ సాగు ఆవశ్యకతను రైతులకు వివరించారు. ప్రస్తుతం సాగు చేస్తున్న పంటల్లో పామ్ ఆయిల్ సాగు ప్రాధాన్యత సంతరించుకున్నదని, కావున రైతులందరూ ఈ పంట సాగు చేసేందుకు మొగ్గు చూపాలని కోరారు. నీటి వసతి బాగా ఉన్న ప్రాంతాలలో ఈ పంటను సాగు చేసుకోవచ్చని, ఒక ఎకరం వరి సాగు చేయడానికి సరిపడా నీటితో మూడు ఎకరాల పామాయిల్ పంటను సాగు చేయవచ్చు అని తెలియజేయడం జరిగింది. పామాయిల్ పంట వేసిన నాలుగో సంవత్సరం నుండి 20 ,25 సంవత్సరాల వరకు దిగుబడి ఇస్తుందని, మొక్కలు, డ్రిప్పు మొదలైనవి సబ్సిడీలో అందుబాటులో ఉన్నాయని రైతులకు తెలియజేయడం జరిగింది. ప్రస్తుతం సాగు చేస్తున్న వరి, పత్తి ,మిర్చి వంటి పంటలలో ఎదురవుతున్న కూలీల సమస్యను కూడా అధిగమించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి ప్రియాంక రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రెవిన్యూ ఉద్యోగులకు రక్షణగా సంఘం పనిచేస్తుంది.

### రెవిన్యూ ఉద్యోగుల క్యాలెండర్, డైరీ పంపిణీ.



**కారేపల్లి, మార్చి5,ప్రజా జ్యోతి:**

ప్రభుత్వం ప్రవేశపెడుతున్న అనేక సంక్షేమ కార్యక్రమాలను విజయవంతంగా ప్రజల్లోకి తీసుకెళ్లి అమలు చేసే క్రమంలో రెవెన్యూ ఉద్యోగులకు ఎదురయ్యే సమస్యలకు రెవెన్యూ ఉద్యోగుల సంఘం అండగా ఉంటుందని జిల్లా అధ్యక్షుడు సునీల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి దొడ్డ పుల్లయ్య పేర్కొన్నారు. బుధవారం సింగరేణి మండల తహశీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ ఉద్యోగుల సంఘం సభ్యత్వ నమోదు, క్యాలెండర్, డైరీ లను ఉద్యోగులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ నిర్ణయాలకు అనుగుణంగా రాత్రి పగలు తేడా లేకుండా నిరంతరం ప్రజలకు సేవలు అందిస్తున్న రెవిన్యూ ఉద్యోగులకు సంఘం అండగా ఎప్పుడూ ఉంటుందన్నారు. గతంలో రెవెన్యూ ఉద్యోగులు ఎదుర్కొన్న అనేక సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్లి పరిష్కరించిన ఘనత సంఘానికి ఉందన్నారు. నిబద్ధత నిజాయితీతో ఉద్యోగులు విధులు నిర్వహిస్తూ రెవిన్యూ ఉద్యోగులు తమ యొక్క గుర్తింపును చాటుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సింగరేణి మండల డిప్యూటీ తహశీల్దార్ పి. కృష్ణయ్య, ఆర్ ఐ,ఎన్. నరసింహారావు, సిబ్బంది వెంకట్, కవిత, రమదేవి తదితరులు పాల్గొన్నారు.

# కూసుమంచిలో బైకులపై కుర్రకారు హల్‌చల్

### రోడ్లపై హడలెత్తిస్తున్న మైనర్ బైక్ రైడర్లు ప్రాణాంతక విన్యాసాలతో స్టంట్లు. భయాందోళనలో ప్రజలు



**కూసుమంచి మార్చి 05 ప్రజా జ్యోతి**

సైలెన్సర్ లేకుండా రయ్.. రయ్.. ఫట్.. ఫట్‌మంటూ దడ పెట్టించే పెద్ద పెద్ద శబ్దాలు. ఒక్క బైక్‌పైనే ముగ్గురు నలుగురు కూర్చొని స్పీడ్ డ్రైవ్‌లు. పిచ్చి పిచ్చి అరుపులు, కేకలతో భయానక రైడ్‌లతో కుర్రకారు కూసుమంచి మండల కేంద్రంలోని నెలకొండపల్లి రోడ్డు, ఖమ్మం – సూర్యాపేట రహదారిలో హోరెత్తిస్తున్నారు. నిత్యం రద్దీగా ఉండే రోడ్లపై కొందరు ఆకతాయిలు చేసే ప్రమాదకర స్టంట్లతో మిగతా వాహనచోదకులు హడలెత్తిపోతున్నారు. బైక్ రేస్‌లతో పక్క నుంచే అతివేగంగా దూసుకెళ్తూ భయాందోళనకు గురిచేస్తున్నారు. మరికొందరైతే పోలీసులు గుర్తించకుండా నెంబర్ ప్లేట్ లేని బైక్‌లపై వెళ్తుండడం నిత్యకృత్యమైంది. తమ పిల్లలను అదుపులో పెట్టకుండా తల్లిదండ్రులు గారాబం చేయడంతో ఇంకా రెచ్చిపోతున్నారు. పోలీసులు సైతం దృష్టిసారించక పోవడం నజర్ వేయకపోవడం తో వీరు రెచ్చిపోతున్నారని విమర్శలు ప్రజల్లో వినిపిస్తున్నాయి. ఏదైనా ప్రమాదం జరగకముందే పోలీసులు దృష్టి సారించాలని మండల ప్రజలు కోరుతున్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

బుధవారం కూసుమంచి మండలం, చేగొమ్మ చింతల్ తండ నందు, నాగేశ్వరరావు కైక దంపతుల కుమార్తె నిఖిత %డ% సంతోష్ ల వివాహా శుభకార్యంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్

# మండలంలో ప్రార్థన స్థలాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

### ఎస్సై ఎన్. రాజారామ్.




**కారేపల్లి, మార్చి 5 ప్రజా జ్యోతి:**

సింగరేణి మండల పరిధిలోని ప్రార్థన స్థలాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఎస్సై ఎన్. రాజారామ్ అన్నారు . కారేపల్లి పోలీస్ స్టేషన్లో బుధవారం ఆయన మాట్లాడుతూ పవిత్ర, ఆధ్యాత్మిక, ధార్మిక సముదాయాలు అనగా గుడి ,మసీదు ,చర్చ్ ,ఈద్గా మొదలైన ప్రార్థన స్థలాలలో నిర్వాహకులు తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని కోరారు. నిర్లక్ష్యం వహించిన ఎడల ఏదైనా సమస్య వచ్చినప్పుడు మరింత జఠిలమై శాంతి భద్రతలకు భంగం వాటిల్లే అవకాశం ఉంటుందన్నారు. కనుక ఆయా నిర్వాహకులు, చైర్మన్, కమిటీ సభ్యులు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు.

# డిగ్రీ ఫలితాల్లో సత్తా చాటిన ప్రతిభ కళాశాల విద్యార్థులు



**కల్లూరు మార్చి 05 (ప్రజా జ్యోతి):**

కాకతీయ యూనివర్సిటీ ప్రకటించిన ఒకటి,మూడు,ఐదవ సెమిస్టర్ డిగ్రీ ఫలితాలలో ప్రతిభ డిగ్రీ కళాశాల విద్యార్థిని విద్యార్థులు ప్రతి సబ్జెక్టులో ఓ గ్రేడ్ సాధిస్తూ యూనివర్సిటీ స్థాయిలో ర్యాంకులు పొందుతూ విజయ ఢంకా మ్రోగించారని తెలియజేస్తూ డిగ్రీ ఫైనల్ ఇయర్ ఐదవ సెమిస్టర్ లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు బీఎస్సీ (బీ జెడ్ సి) గ్రూప్ లో జి. నవ్య 9.01 యూనివర్సిటీ ర్యాంక్, ఎం. గౌతమి 8.85, బిఎస్సీ (యంసిసిఎస్) గ్రూప్ లో ఆర్. ఉమారాణి 8.67, బీకాం( సి ఎ) గ్రూప్ లో ఎస్కె .రఫీ పాషా 7.61, పి. శివశంకర్ 7.35 , బి ఏ (హెచ్ ఈ పి )గ్రూప్ లో ఎండి అఫ్రా 8.51 యూనివర్సిటీ ర్యాంకులు సాధించిన మా విద్యార్థిని విద్యార్థులకు ప్రతిభ ఎడ్యుకేషనల్ సొసైటీ కల్లూరు సెక్రెటరీ, కరస్పాండెంట్ డాక్టర్ లక్కినేని రఘు,ప్రతిభ విద్యాసంస్థల చైర్మన్ లక్కినేని ప్రసాద్,డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ రామల ప్రసాద్, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ జి. నాగేశ్వరరావు,అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే సిపిఎం ధ్యేయం.

**కారేపల్లి, ఫిబ్రవరి 5,ప్రజా జ్యోతి:**

ప్రజా సమస్యల పరిష్కారానికి సిపిఎం పోరాటం చేస్తుందని సిపిఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం అన్నారు . బుధవారం సింగరేణి మండల కేంద్రంలో రేగళ్ల మంగయ్య అధ్యక్షతన జరిగిన సిపిఎం మండల కమిటీ సమావేశంలో వీరభద్రం మాట్లాడుతూ కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికలకు ముందు ఎన్నో హామీలు ఇచ్చాయని ,అమలు చేయడంలో మాత్రం అలసత్వం, నిర్లక్ష్యం వహిస్తూ ప్రజలను మోసం చేస్తున్నాయని విమర్శించారు. నరేంద్ర మోడీ నిరుద్యోగులకు, రైతులకు ఎన్నో హామీలను ఇచ్చి మరిచారని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు, రైతు రుణమాఫీ, రైతు భరోసా, గ్యాస్ సబ్సిడీ ,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, మహిళలకు రూ 2500ల సహకారం వంటివి అనేక నిబంధనలు పెట్టి ఏవీ అమలు చేయకుండా చేసే ప్రయత్నం జరుగుతున్నదని విమర్శించారు. ఈ ప్రజా సమస్యల పరిష్కారానికై సిపిఎం ప్రజలను చైతన్య పరిచి పోరాడుతుందని, సమస్యలు పరిష్కారమయ్యేంతవరకు ప్రజలు సమరశీల పోరాటం నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కే. నరేంద్ర ,మండల నాయకులు కొండబోయిన ఉమావతి , వల్లభనేని మురళి, సురభాగ ధనమ్మ, కేశగాని ఉపేందర్, బానోత్ కిషన్, ధరావత్ వినోద్, తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఓటమిలో ప్రధాన పాత్ర పోషించిన మొండెం కిరణ్ కుమార్..



**వైరా(తల్లాడ), ఫిబ్రవరి 5 (ప్రజా జ్యోతి న్యూస్):**
అదిలాబాద్ కరీంనగర్ మెదక్ నిజాంబాద్ గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ గెలుపొందటంలో బీఎస్పీ పార్టీ కీలక పాత్ర పోషించింది. బీఎస్పీ పార్టీ నుంచి ప్రొఫెసర్ ప్రసన్న హరికృష్ణ భారతీయ రాష్ట్ర సమితి మద్దతు తో బరిలో దిగడం జరిగింది. అత్యంత హోరాహోరీగా జరిగిన ఈ ఎమ్మెల్సీ మహాసంగ్రామ ఎన్నికలలో ప్రసన్న హరికృష్ణ తన మొదటి ప్రాధాన్యత ఓట్లను 60000 పైచిలుకు సాధించడం తో కాంగ్రెస్ పార్టీ ఓటు బ్యాంకు గండి కొట్టినట్లు అయింది. బిఎస్పి పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ ఎన్ని ఓట్లు సాధించడంలో ప్రధాన భూమిక గా ప్రస్తుతం ట్రెండ్ గా మారిన బీసీ వాదం గ్రాడ్యుయేట్స్ లో చైతన్యం ప్రధాన అంశాలు.

వీటన్నిటితోపాటు ఖమ్మం జిల్లా వైరా మండలానికి చెందిన రైట్ ఛాయిస్ విద్యాసంస్థల అధినేత మేడం కిరణ్ కుమార్ ప్రధాన పాత్ర పోషించారు. ప్రసన్న హరికృష్ణ వెన్నంటే ఉంటూ హరికృష్ణ ఎమ్మెల్సీ ప్రచారం మొదలు పెట్టిన దగ్గర నుంచి వెన్నంటే ఉంటూ కాంగ్రెస్ పార్టీ క్యాడర్ ను బీఎస్పీ పార్టీ వైపు టర్న్ చేయటంలో కీలక పాత్ర పోషించారు. అన్ని కుల సంఘాలను మెండం కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రసన్న హరికృష్ణ కలుస్తూ వారి మద్దతు కూడా పలికారు.పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రధాన అనుచరుడుగా ఉంటూ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా ఉంటూ ఏఐసీసీ తెలంగాణ రాష్ట్ర ఇన్చార్జ్ విశ్వనాథంతో సన్నితంగా తిరుగుతూ బయట జిల్లా ఎన్నికలకు వచ్చేసరికి తల్లి లాంటి కాంగ్రెస్ పార్టీకి వెన్నుపోటు పోడవటం ద్రుగ్భాంతి కరమైన విషయం. ఇలాంటి పార్టీ ద్రోహులను వెన్నుపోటు దారులను గుర్తించి తక్షణమే పార్టీ నుంచి బహిష్కరిస్తూ తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా కాంగ్రెస్ పార్టీ క్యాడర్, కార్యకర్తలు కోరుతున్నారు.





# వరదలకు నష్టపోయిన రాకాసి తండా వరద బాధితుల సమస్యలు పరిష్కరించాలి

### సిపిఎం ఆధ్వర్యంలో డిమాండ్

తిరుమలాయపాలెం, మార్చి 5, ప్రజా జ్యోతి :



వరదలకు నష్టపోయిన తిరుమలాయపాలెం మండలం లోని రాకాసి తండా వాసుల సమస్యలను పరిష్కరించాలి కోరుతూ బుధవారం తహసిల్దార్ పి.వి రామకృష్ణ కు సిపిఎం ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు తిరుమలాయపాలెం మండలం రాకాసి తండా తుఫానుల తాకిడికి వరదలు వచ్చి తీవ్రంగా నష్టపోయిన రాకాసి తండా వాసుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ తహసిల్దార్ కి తండావాసులతో కలిసి మెమోరాండం సమర్పించడం జరిగింది. ప్రధాన సమస్యలు వరదలకు ముంపుకు గురైన వారందరినీ వేరే చోట తీసుకెళ్లి కొత్త ఇండ్లు నిర్మిస్తానని ఇంటి స్థలాలు ఇస్తామని అట్లాగే వరద ముంపుకు కోతకు గురైన భూములను బాగుస్తామని నష్టపోయిన వారందరికీ నష్ట పరిహారం ఇస్తామని చెప్పారు అట్లాగే వరదలకు తడిసిన ధాన్యాన్ని కొంటామని ఆరోజు అధికారులు, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హామీ ఇచ్చారు కానీ ఇంతవరకు అటువంటి వాగ్దానాలు అమలు కాకపోవడం వల్ల అక్కడ ఉండాలో తెలియక వేరే చోట ఉండలేక నష్టపోయిన ఇండ్లను బాగు చేసుకోటానికి అవకాశాలు లేక ఇబ్బందులు పడుతున్నారని భూమి కోతకు గురైన భూమిని బాగు చేసుకోలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న ఆరు నెలలు కావస్తున్న ఈ యొక్క సమస్యలు ఇంతవరకు పరిష్కార కాకపోవడం తో స్పందించిన తండావాసులందరూ భారీగా తరలివచ్చి తాసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా తహసీల్దార్ పి. వి రామకృష్ణ మాట్లాడుతూ మీ అందరికీ న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకుంటారని హామీ ఇచ్చారు యొక్క కార్యక్రమాలను సిపిఎం మండల కాంగ్రెస్ కొమ్ము శ్రీను మాట్లాడుతూ వరదలు వచ్చి ఆరు నెలలు కావొత్తున్న ఇంతవరకు కాలనీ ఇల్లు నిర్మించకపోవడం వల్ల వేరే చోటకు తరలించకపోవడం వల్ల ఉన్న ఇండ్లు బాగు చేసుకోలేక అక్కడికి వెళ్లలేక తీవ్ర మనసు మానసిక వేద గురవుతున్నారని తడిసిన ధాన్యాన్ని కొంటామని చెప్పిన అధికారులు ఎంతవరకు కొనుక్కోకుండా అవి పనికిరావు అని ఇప్పుడు చెప్తున్నారు అని నష్టపోయిన కుటుంబాలకు నష్టపర ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు మంత్రిగారు ఇచ్చి సహదేవ్న హామీని నెరవేర్చాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో జరుపుల లీల బీమోహన్ బోడ బాబురావు పి సుజాత బి జ్యోతి సునిత జి బాబు బి రాందాస్ సిపిఎం మండల నాయకులు దాసరి మహేందర్ కొమ్ము నాగేశ్వరరావు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు

## రాయల నాగేశ్వరరావు విగ్రహావిష్కరణ, పిండిప్రోలు లో జరుగు సభలను జయప్రదం చేయండి

### సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్. నాయకులు కమ్మ కోమటి నాగేశ్వరరావు, తిమ్మిడి హనుమంతరావు.

తిరుమలాయపాలెం, మార్చి 5, ప్రజా జ్యోతి :

సిపిఐ(ఎంఎల్) ప్రజాపంథా సిద్ధాంతకర్త కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ తొమ్మిదవ వర్ధంతి సభ పోస్టర్లను పిండిప్రోలు బచ్చోడు గ్రామాలలో సిపిఐ ఎంఎల్ మాసు లైన్ గోడ పోస్టర్స్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ (ప్రజాపంథా) ఖమ్మం జిల్లా నాయకులు కమ్మ కోమటి నాగేశ్వరరావు. తిమ్మిడి హనుమంతరావు మాట్లాడుతూ భారత విప్లవ ఉద్యమంలో 50 సంవత్సరాలు అజ్ఞాత జీవితం గడిపి అనేక ప్రజా ఉద్యమాలను నిర్మించిన ఘనత కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ (రవన్న)కు ఉందన్నారు. గోదావరి లోయ పరిహాక ప్రాంతంలో లక్షలాది ఎకరాల పోడు భూములను గిరిజనులు గిరిజనేతర పేద ప్రజలకు సాధించడంలో రవన్న పాత్ర క్రియాశీలకమైందని వారన్నారు. అలాగే ఏజెన్సీ ప్రాంతంలో కరెంటు, రహదారి , విద్య, వైద్యం అభివృద్ధి చెందాలని అనేక ప్రజా పోరాటాలు నిర్వహించడంలో కామ్రేడ్ రవన్న చూపిన మార్గదర్శకం పార్టీకి అమోఘంగా ఉందని వారన్నారు. కామ్రేడ్ రవన్న భారతదేశంలో విప్లవం విజయవంతం కావాలంటే రష్యా తరహా పెట్టుబడిదారీ దేశంగా ఇండియా ఉందని ఈ మారిన పరిస్థితి అనుగుణంగా పార్టీ కార్యక్రమం, పందా, నిబంధనావలిని మార్చుకోవాలని సిద్ధాంతికరించిన గొప్ప నాయకుడని వారు కొని ఆడారు. భారతదేశంలో పెట్టుబడిదారీ వ్యవస్థకు వ్యతిరేకంగా వర్గ పోరాటాలను చేయాలని వారు ఆశించారని, దాని ద్వారానే విప్లవం విజయవంతం అవుతుందని నమ్మిన సిద్ధాంతకర్త అని అన్నారు. కామ్రేడ్ రవన్న తొమ్మిదవ వర్ధంతి వర్ధంతి సభను ఖమ్మం రామ నర్సయ్య విజ్ఞాన కేంద్రంలో మార్చ్ 9 తారీఖున, మార్చి 8వ తారీఖున పిండిప్రోలు గ్రామంలో రాయల నాగేశ్వరావు విగ్రహావిష్కరణ సభను నిర్వహిస్తున్నామని ఈ వర్ధంతి సభకు ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు ఈ సందర్భంగా పిలుపు నిచ్చారు. రాయల నాగేశ్వరరావు పిండిప్రోలు గ్రామ సర్పంచిగా, ఎంపీటీసీగా ప్రజాప్రతినిధిగా గ్రామంలో స్కూలు, కాలేజీ, హాస్పటల్లో, సంత తదితర గ్రామ అభివృద్ధిలో తన జీవితం అంకితం చేసిన ఆదర్శ ప్రజాప్రతినిధి సిపిఐ (ఎంఎల్) ప్రజాపంద నాయకుడిగా ఎంత గుర్తింపు పొందిన నాయకుడని ఇతర దేశాలకు కూడా రాయల నాగేశ్వరావు అంటే ఎంతో గౌరవ అభిమానం అని అలాంటి అమరవీరుల విగ్రహా ఆవిష్కరణ సభలను మార్చి 8 న పిండిప్రోలు లో జరుగుతుంది అని విజయవంతం చేయవలసిందిగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పాలేరు డివిజన్ మండల నాయకులు మాస్ లైన్ మండల కార్యదర్శి సోమనపల్లి వెంకటేశ్వర్లు. వెన్నబోయిన శ్రీనివాసరావు, బానోత్ శంకర్. ఆరంపల్లి వెంకన్న. గోకినపల్లి సరోజిని. పుసులూరి పుల్లయ్య. ఫసలాది వెంకన్న. కలపాల జయమ్మ. పులి గుజ్జు వెంకటస్వామి. నామ అప్పారావు. అంగిరేకుల లింగయ్య, అంగిరేకుల పిచ్చయ్య. తిమ్మిడి రఘుబాబు. మల్లయ్య, స్వప్న. ఉప్పమ్మ. గోపమ్మ. విజయ. గంగమ్మ. రామ నర్సమ్మ. అనిత. గురవమ్మ. సైదమ్మ. రాధా. రామ నర్సమ్మ. నీలకంతం. అంగిరేకుల లింగయ్య. లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

